నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి 1
ఆదివారం 23 ఏప్రిల్ 2023

బాసర సరస్వతిని దర్శించుకున్న జిల్లా జడ్జి



నవతెలంగాణ-కంఠేశ్వర్

అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని బాసర సరస్వతి అమ్మవారిని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల, జూనియర్ సివిల్ జడ్జి భవ్య శనివారం సందర్శించారు. అనంతరం బాసర పుణ్యక్షేత్రం గోదావరినది ఒడ్డునగల శివాలయం వద్ద శివపూజ, గంగా హారతిలో పాల్గొన్నారు. వేదపండితులు వారితో ప్రత్యేక పూజలు చేయించారు.

సాలూరలో వెల్లివిరిసిన మతసామరస్యం



నవతెలంగాణ-బోధన్

సాలూర మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు ముగించిన అనంతరం వారికి బస్టాండ్ వద్ద శుభాకాంక్షలు తెలపడానికి కులమతాలకతీతంగా నాయకులు బారులు తీరారు. అలయ్, బలాయ్ చెప్తూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అక్కడే మహాత్మా బసవేశ్వర జయంతి నిర్వహించడంతో కార్యక్రమంలో మైనార్టీ సోదరులు పాల్గొన్నారు. దాంతో హిందూ ముస్లింలు కలిసి పండగలు ఒకేసారి జరపడంతో మత సామరస్యానికి నిదర్శనంగా మారింది.

అన్నీ మతాలనూ గౌరవిస్తాం

- స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి
- మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట..
- ఎమ్మెల్యే హన్మంత్‌షిండే
- ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలి..
- కలెక్టర్ జితేష్ వి పాటిల్
- ఘనంగా రంజాన్ వేడుకలు



నసురుల్లాబాద్ : స్పీకర్ అలయ్ బలయ్..

నవతెలంగాణ-నసురుల్లాబాద్/తాడ్వాయి/పిట్లం

అన్ని మతాల సాంప్రదాయాలనూ, పండుగలనూ తెలంగాణ ప్రభుత్వం గౌరవిస్తుందని రాష్ట్ర శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం ముస్లిం సోదరులకు రంజాన్ పండగ ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు. బాన్సువాడ పట్టణంలో ఈద్గా వద్ద ముస్లిం సోదరులు మర్యాదపూర్వకంగా కలిసేందుకు స్పీకర్‌ను ఆహ్వానించారు. దీంతో ఈద్గా వద్దకు వెళ్లి ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ పండగ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అన్ని వర్గాలను, సంప్రదాయ పండుగలను గౌరవిస్తున్నారని, త్యాగానికి, సేవా నిరతికి రంజాన్ పండుగ మారుపేరని పేర్కొన్నారు. భక్తి శ్రద్ధలతో కఠిన ఉపవాస దీక్షలు ఉంటూ ముస్లిం సోదరులు తమ ఇష్టదైవాన్ని కొలవడం ఆదర్శప్రాయమని చెప్పారు. అల్లా కృపా కటాక్షాలతో ఈ రంజాన్ పర్వదినం.. ప్రతి ఒక్కరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని స్పీకర్ పోచారం ఆకాంక్షించారు. సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సమస్త మానవాళి సుభిక్షంగా ఉండాలని అన్నారు. అత్యంత కఠోరమైన ఉపవాస దీక్షలను నెలరోజుల పాటు పాటించడం ఇస్లాం గొప్పదనాన్ని చాటుతోందని చెప్పారు. క్రమశిక్షణ, దాతృత్వం, దివ్య చింతనల కలయికే రంజాన్‌గా స్పీకర్ అభివర్ణించారు. దివ్య ఖురాన్ అవతరించిన ఈ శుభ సందర్భాన ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్నానని చెప్పారు. ప్రతిఒక్కరూ సంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నానని చెప్పారు. నసురుల్లాబాద్ మండల ముస్లింసోదరులకు పార్టీ అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పిట్లం : మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. మండల కేంద్రంలో ఈద్గా వద్ద రంజాన్ పర్వదిన ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైనార్టీల సంక్షేమానికి దేశంలో మరెక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని కేసీఆర్ నేతృత్వంలో రంజాన్ పండగను రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పేద ముస్లింలకు దుస్తులు అందజేస్తున్నట్టు వివరించారు. మసీదులు, ఈద్గాల అభివృద్ధి, మరమ్మతులకు నిధులు అందిస్తూ, మైనారిటీ గురుకులాలను ఏర్పాటు చేసి, ఇమామ్, మౌజములకు నెలకు రూ.5వేల చొప్పున గౌరవ వేతనం అందిస్తూ, పేదింటి ఆడపిల్లలకు షాదీముబారక్ పథకం ద్వారా రూ.లక్ష 116 అందిస్తున్నామని వివరించారు. ఈద్గాలో ఎమ్మెల్యే హన్మంత్‌షిండే, కాంగ్రెస్ పార్టీ నాయకుడు తోట లక్ష్మీకాంతరావ్, ఇతర ప్రముఖులు ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అలై బలై తీసుకుంటూ ఒకరికొకరు అలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకుని, సేమియా సేవించారు. అనంతరం తోట లక్ష్మం కాంతరావ్ మాట్లా డుతూ.. సామరస్యానికి రంజాన్ ప్రతికని తెలిపారు. శాంతి, సౌభ్రాతృత్వం, సోదర భావం, సహాయం, కష్ట సుఖాలను పరస్పరం పంచుకునే సద్గుణాలను పవిత్ర రంజాన్ మాసం సూచించిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు వాసవి రమేష్, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ సాయిరెడ్డి, చిల్లర్గి సింగిల్ విండో చైర్మన్ సూరత్‌వంతు రెడ్డి మాజీ జెడ్పీటీసీ ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు రామ్‌రెడ్డి, పంచాయతీ డైరెక్టర్ బొడ్డ రాజు, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి : ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి ఆర్డీవో కార్యాలయం సమీపంలో రంజాన్ పండుగను పురస్కరించుకొని మైనార్టీ సోదరులకు ప్రభుత్వం తరపున సేమియాను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగ నిలుస్తుందని తెలిపారు. మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు చెప్పారు. సర్వమత సౌభ్రాతృత్వానికి మైనార్టీల జీవితాల్లో ఈ పండుగ ఆనందం తీసుకువచ్చిందని పేర్కొన్నారు. పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ముజిబుద్దీన్‌కు కలెక్టర్, ఎస్పీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్‌కు కలెక్టర్, ఎస్పీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ వెంకట్‌రావు, అధికారులు, మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.



తాడ్వాయి : సేమియా పంపిణీలో కలెక్టర్

తరుగు తీయొద్దు

- సహకార సంఘానికి తాళం వేసిన రైతులు
- వంటావార్పు చేసి నిరసన



సహకార సంఘం ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు

నవతెలంగాణ-మోర్తాడ్

ధాన్యం తూకం వేసే సమయంలో కడ్తా తీయొద్దని రైతులు డిమాండ్ చేశారు. శనివారం మోర్తాడ్ మండల కేంద్రంలో ఆందోళన చేపట్టారు. మండల కేంద్రంలోని సహకార సంఘం పరిధిలో ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం వేసే సమయంలో 40 కిలోలు కాకుండా అదనంగా 42 కిలోలతో బస్తాలను తూకం వేస్తున్నారని రైతులు తెలిపారు. అంతేకాకుండా మరో రెండు కిలోలు కడ్తా తీసేందుకు ఒప్పుకోవాలని రైతులకు సొసైటీ సిబ్బంది ఒత్తిడి చేయడంతో స్థానిక తక్కూరివాడ కాలనీ రైతులు సహకార సంఘం వద్దకు చేరుకుని విండో చైర్మన్‌ను ప్రశ్నించారు. సహకార సంఘానికి తాళం వేశారు. అక్కడే వంటావార్పు చేసి నిరసన చేపట్టారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు మద్దతు ధర లేక ఇబ్బందులు పాలవుతున్న సమయంలో అధికారులు వరి కొనుగోలు కేంద్రాలలో కడ్తా పేరుతో దోపిడీకి పాల్పడి రైతులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తానికే కడ్తా తీయొద్దని డిమాండ్ చేశారు. ఉదయం 8 గంటలకు ప్రారంభించిన ఆందోళనను సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగించారు. విండో చైర్మన్‌తో పాటు సిబ్బందిని, ఓ డైరెక్టర్‌ను సహకార సంఘంలోనే ఉంచి తాళం వేశారు. రైతులకు సహాయ సహకారాలు అందించాల్సిన సహకార సంఘం సభ్యులే రైతులు పండించిన పంటను కడ్తా పేరుతో దోపిడీకి పాల్పడడం సరికాదని, ప్రయివేట్ వ్యాపారుల కంటే అధికంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే దోపిడీ జరుగుతుందని ఆరోపించారు. రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీల ద్వారా రైస్ మిల్‌కు పంపిన అక్కడ అన్‌లోడ్ చేసుకోవడం లేదని రైతులు అదనంగా కడ్తాకు ఒప్పుకుంటేనే అన్‌లోడ్ అవుతుందంటూ సహకార సంఘ సిబ్బంది రైతులకు ఫోన్ చేసి ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. ఉన్నతాధికారులు తమకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. భీంగల్ సీఐ వెంకటేశ్వర్లు అక్కడికి చేరుకుని రైతులను సముదాయించే ప్రయత్నం చేసినా వినకపోవడంతో స్థానిక తహసీల్దార్ బావయ్య జిల్లా ఉన్నత అధికారులను సోమవారం స్థానిక సహకార సంఘానికి పిలిపించి రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. సోమవారం వరకు సహకార సంఘంలో ఎలాంటి కార్యకలాపాలు కొనసాగకుండా ఉండేందుకు రైతులు సహకార సంఘానికి తాళం వేశారు.

చెడగొట్టు వాన..

- తడిసిన ధాన్యం
- ఈదురుగాలులకు నేలకొరిగిన ధ్వజస్తంభం





తడిసిన ధాన్యాన్ని చూపుతున్న రైతులు



ఇంటిపై పడిన చెట్టు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండల కేంద్రంతోపాటు, ఆయా గ్రామాలలో శనివారం చెడగొట్టు వాన పడింది. దీంతో కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం తడిసి ముద్దయింది. గన్నారం గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం ముందు గల ధ్వజస్తంభం భారీ ఈదురుగాలులకు నేలకొరిగింది. అలాగే ఇందల్వాయి నుంచి ధర్పల్లి వెళ్లే రహదారిపై పెద్ద చెట్టు నేలకొరగడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అలాగే పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. పలు ఇండ్లపై చెట్లు పడడంతో నివాస గృహాలకు నష్టం వాటిల్లింది.

జువైనల్ హెూమ్ నుంచి నలుగురు బాల నేరస్తులు పరారీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని జువైనల్ హెూమ్ నుంచి బాల నేరస్తులు పరారీ అయ్యారు. ఈ ఘటన శుక్రవారం రాత్రి ఆలస్యంగా వెలుగు చూసింది. నగరంలోని నాగారంలో గల బాల నేరస్తులు పరిశీలన గృహం నుంచి నలుగురు బాల నేరస్తులు శుక్రవారం సాయంత్రం కిటికీ ఊచలను తొలగించి పరారీ అయ్యారు. అందులో ముగ్గురు పూర్వపు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందినవారు కాగా.. ఒకరు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ చెందిన వారిగా గుర్తించారు. నగరంలోని 5వ టౌన్ పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో బాల నేరస్తులు జువైనల్ హెూమ్ నుంచి తప్పించుకోవడం గమనార్హం. గతంలోనూ బాల నేరస్తులు జువైనల్ హెూమ్ నుంచి తప్పించుకున్నారు. అయితే భద్రత చర్యల విషయంలో నిర్లక్ష్య ధోరణి కారణంగా తాజాగా నలుగురు పరారీ అయినట్టు తెలుస్తోంది. ఈ మేరకు జువైనల్ హెూం నిర్వాహకులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. జువైనల్ హెూమ్ నుంచి పరారైన నలుగురి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ మేరకు వైర్లెస్ మెసేజ్ అన్ని పోలీస్ స్టేషన్‌లకు పంపించారు. శుక్రవారం రాత్రి బాల నేరస్తుల కోసం పోలీస్ శాఖ జల్లెడ పడుతుంది. పరారీ అయిన వారిలో కొందరిపై హత్య అభియోగాలు ఉన్నట్టు తెలిసింది. ఈ విషయమై ఐదవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సాయినాథ్‌కు వివరణ కోసం ఫోన్ చేయగా అందుబాటులోకి రాలేదు.

ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. మండలంలోని ధర్మారం బి, మెంట్రాజ్‌పల్లి గ్రామాల్లో సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శనివారం సందర్శించారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే అధికారులకు తెలియచేయాలని, నేరుగా తన దృష్టికి కూడా తీసుకురావచ్చని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతంగా, పూర్తిస్థాయిలో నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంట వెంటనే లారీలలో లోడ్ చేయించి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, రైతుల ప్రయోజనాలతో ముడిపడిన అంశం అయినందున ఎంతమాత్రం అలసత్వానికి తావివ్వకూడదని హితవు పలికారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సేకరించిన ధాన్యం అకాల వర్షాలకు తడిసిపోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, టార్పాలిన్‌లను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ధాన్యం విక్రయించిన రైతులకు వెంటవెంటనే బిల్లుల చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, షామియానాలు అందుబాటులో ఉంచాలన్నారు. ఓ.టీ.పీ సమస్యను పరిష్కరిస్తామని, ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. ఇప్పటివరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా 60వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్టు తెలిపారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ చంద్రప్రకాశ్, సివిల్ సప్లయ్ డీఎం జగదీష్, సొసైటీల చైర్మన్లు, సీఈఓలు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ముస్లింలు శనివారం ఘనంగా ఈద్-ఉల్-ఫితర్‌ను జరుపుకున్నారు. రంజాన్ మాసం సందర్భంగా నెల రోజులుగా పవిత్రమైన నిష్టతో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలు... రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చిన్న పెద్ద తేడా లేకుండా నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. అనంతరం నిరుపేదలకు తమ వంతు సహాయం అందించారు. పలుచోట్ల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. - నవతెలంగాణ-విలేకరుల బృందం



మద్నూర్ : చిన్నశక్కర్గలో ముస్లింల ప్రార్థన



తాడ్వాయి : కామారెడ్డి జిల్లా కేంద్రంలో పాల్గొన్న షబ్బీర్‌అలీ



నసురుల్లాబాద్‌లో..



సదాశివనగర్‌లో..



పిట్లంలో..



గాంధారిలో..



ఎడపల్లిలో..



జుక్కల్‌లో..



రెంజల్‌లో..



లింగంపేట్‌లో..



బిచ్కుందలో..

నవతెలంగాణ
నిజామాబాద్
2
ఆదివారం 23 ఏప్రిల్ 2023

డబ్బులను వాడుకున్న మహిళ మండలి లీడర్‌పై కేసు

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలకేంద్రానికి చెందిన మహిళ మండలి లీడర్‌పై సంఘ సభ్యులు ఏర్గట్ల పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం ఎస్సై రాజు కేసు నమోదు చేశారు. ఎస్సై రాజు వివరాల ప్రకారం... మండలకేంద్రానికి చెందిన స్వప్న డ్వాక్రా మహిళ మండలి లీడర్ అయిన జక్కని లక్ష్మీ 11 నెలలుగా లక్షా 64 వేల 172 రూపాయలను బ్యాంక్‌లో కట్టకుండా సొంతానికి వాడుకుంది. ఆమె చేతిలో మోసపోయామని తెలుసుకున్న స్వప్న డ్వాక్రా గ్రూప్ సభ్యులు జక్కని లక్ష్మీపై ఫిర్యాదు చేశారన్నారు. ఈమేరకు కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు.

చిన్నారులకు అన్నదానం

నవతెలంగాణ-ఆర్మూర్



పట్టణానికి చెందిన రేణుక జువెలరీ యజమాని సంతని గణేష్, సౌజన్యల వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని పెరికిట్, కొటా ర్మూర్‌లో గల మహతి స్వచ్ఛంద సంస్థ చిన్నారులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు తమకు తోచిన విధంగా సేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయమని ట్రస్టు నిర్వాహకులు నరేష్ కుమార్, నిర్మల తెలిపారు.

ఘనంగా ఈద్-ఉల్-ఫితర్

- కిటకిటలాడిన ఈద్గాలు
- ప్రశాంతంగా రంజాన్ వేడుకలు
- ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు

నవతెలంగాణ-విలేకరులు

నెల రోజులుగా ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులు శనివారం రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాలు, మసీదుల్లో ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. గ్రామాల్లో ముస్లిం సోదరులకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నూతన వస్త్రాలను ధరించి మసీదులో ఈద్ ఉల్ ఫితర్ ప్రత్యేక ప్రార్ధనలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహించు కున్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ సమీపంలో ఉన్న కచియ మసీదులో, జిల్లా ప్రాంగణంలో గల జామా మసీదులో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ప్రవచనాలు ఖురాన్ పఠనం చేశారు. ఈద్ ముబారక్ అంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రత్యేక వంటకాలు పాయసం షీర్ కుర్మా విందు ఏర్పాటు చేశారు. కొందరు ముస్లింలు పేదవారికి దుస్తులు, బియ్యం దానం చేశారు. జిల్లాలో ఈద్గాలు, మసీదులు భక్తుల తాకిడితో సందడిగా మారాయి. వీధుల వెంట అలాయ్ బలాయ్ తీసుకోవడంతో రంజాన్ పండుగ సందడిగా మారింది.


కంఠేశ్వర్ : ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింసోదరులు


ఆర్మూర్ : మర్కజ్ కమిటీ అధ్యక్షులు మొహిసుద్దీన్‌కు బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆశన్నగారి రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు పండిత్ పవన్ శుభాకాంక్షలు


ధర్పల్లి: ఈద్గావద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింసోదరులు


కమ్మర్‌పల్లి: ఈద్ ముబారక్ తెలుపుకుంటున్న చిన్నారులు


కంఠేశ్వర్: పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న నిజామాబాద్ ఉద్యోగ జేఏసీ నాయకులు


జక్రాన్‌పల్లి : పడగల్‌లో ముస్లింసోదరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న సర్పంచ్, ప్రజాప్రతినిధులు


కమ్మర్‌పల్లిలో..


డిచ్‌పల్లి : రంజాన్‌వేడుకల్లో పాల్గొన్న ముస్లింసోదరులు


డిచ్‌పల్లి : వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు


ముప్కాల్ : శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు


సిరికొండలో...


డిచ్‌పల్లి : రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

చివరి గింజ వరకు కొనుగోళ్లు : ఎంపీపీ


కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎంపీపీ

నవతెలంగాణ-ధర్పల్లి

రైతులు కష్టపడి పండించిన ధాన్యాము అకాల వర్షానికి ఎప్పుడెమవుతుందోనని, అధైర్య పడద్దని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి అన్నారు. శనివారం ఐకేపి ఆధ్వర్యంలో మండలంలోని సీతాయిపేట, నడిమి తండల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గన్నిబాగుల సమస్య లారీల సమస్యలు ఏమైనా వస్తే తమ దష్టికి తెచ్చినట్లయితే రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ దష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. కార్యక్రమంలో ధర్పల్లి సొసైటీ చైర్మెన్ మల్లికార్జున్, ధర్పల్లి సీతాయిపేట, గుడితండాల సర్పంచులు ఆర్మూర్ పెద్ద బాలరాజ్, లొక్కిడి విజయ రాములు, లింబియనాయక్, ఐకేపి ఏపీయం సునీత, ఎమ్మెస్ అధ్యక్షురాలు లావణ్య, వీఓ శాంత, సిఏ అనసూయ, నిశాంత్, దారావత్ గోపాల్ నాయకులు తాదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

- సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జైపాల్ రెడ్డి
- వేసవి సాఫ్ట్‌బాల్ శిక్షణ శిబిరం

నవతెలంగాణ-డిచ్‌పల్లి


శిక్షణలో పాల్గొన్న క్రీడాకారులు

తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాలల పరిధిలో నిర్వహిస్తున్న వేసవి సాఫ్ట్ బాల్ శిక్షణ శిబిరం శనివారం డిచ్‌పల్లి మండలంలోని సుద్దపల్లి గురుకుల పాఠశాలలో నిర్వహించారు. ఈ శిక్షణ శిబిరానికి ముఖ్యఅతిథిగా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జైపాల్ రెడ్డి పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ గురుకుల పాఠశాల, కళాశాల నుండి అంతర్జాతీయ స్థాయిలో ఆడి వరల్డ్ టీంలో నిలిచిన దయ్యాల లిఖితలా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు ఎదగాలని కోరారు. ఈ శిబిరానికి కన్వీనర్‌గా వ్యవహరిస్తున్న సుద్దపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గోదావరి మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ గురుకుల, మహాత్మ జ్యోతిబాపూలే, గిరిజన సంక్షేమ, ఏక లవ్య మోడల్ గురుకులాలకు చెందిన (నాలుగు సంక్షేమ శాఖల పరిధిలో) 90మంది క్రీడాకారిణి శిక్షణలో పాల్గొనడం అభినందనీయమన్నారు. మెరుగైన భోజన వసతి కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ శిక్షణ శిబిరానికి కావలసినటువంటి డ్రెస్సులను, ఆట పరికరాలను సొసైటీ అందజేసిందని, వీరు 15 రోజులపాటు ఇక్కడే ఉండి ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిబిరంలో సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి నవీన్, అసిస్టెంట్ కన్వీనర్ స్వరూప, పాఠశాల జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ శారద, జిల్లా క్యాంప్ ఇన్చార్జిగా పిడి ఉదయశీల, క్యాంప్ ఆర్గనైజర్ నల్లూరి లత, క్యాంప్ కోచ్ వేముల మౌనిక, నాలుగు సొసైటీలకు సంబంధించిన పిఈటిలు పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బాజిరెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలను ముగించుకుని ఈద్ ఉల్ ఫితర్ వేడుకను జరుపుకుంటున్న ముస్లిం సోదరులందరికీ టిఎస్ ఆర్టీసి చైర్మన్ నిజాంబాద్ గ్రామీణ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తన నివాసంలో శనివారం మాట్లాడుతూ.. రంజాన్‌ను అధికారికంగా నిర్వహిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణా అని, ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతకు నిదర్శనమని తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వానికి తెలంగాణా రాష్ట్రం ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. ముస్లిం సోదరులతో అలాయ్ బాలయ్ తీసుకున్న ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

రక్తదానం ఆరోగ్యకరమైన అలవాటు

ఏసీపీ కిరణ్‌కుమార్


మాట్లాడుతున్న ఏసీపీ కిరణ్‌కుమార్

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యక్రమాలు అందరికి ఆదర్శమని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని ఏసీపీ కిరణ్ కుమార్ అన్నారు. ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ నిజామాబాద్ రూరల్ మండల కమిటి ఆధ్వర్యంలో పాల్ద గ్రామంలోని మహాలక్ష్మిదేవి ఆలయ ప్రాంగణంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పలు గ్రామాల యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎసీసీ కిరణ్ కుమార్ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రక్తదానం ఒక సామాజిక అవసరమనిచ రక్తదానం ఒక ఆరోగ్యకరమైన అలవాటని అన్నారు, ప్రతి ఒక్కరు సామాజిక సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.. అనంతరం ఏసీసీ రక్తదానం చేశారు. శిబిరంలో మెత్తం 35 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు, పాల్ద గ్రామ ఎంపీటీసీ నరేష్, వీడీసీ సభ్యులు అడేందర్, కొండూర్ సర్పంచ్ అశోక్, సంస్థ ప్రతినిధులు రాజేష్ శర్మ, అభిలాష్, శేఖర్, మధు, అరుణ్ మరియు దారం గంగాధర్, లక్కంపల్లి సంజీవ్ రావ్, చందా జగన్ మోహన్, సుభాష్ పద్మ అమర్నాథ్, తిర్మన్‌పల్లి, పాల్దా, జలాల్పూర్ గ్రామాల యువకులు పాల్గొన్నారు.

18వ డివిజన్‌లో పలు ప్రారంభోత్సవాలు


శంకుస్థాపన చేస్తున ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

నగరంలోని ముబారక్‌నగర్‌లో వివిధ ప్రాంతాల్లో సీసీరోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం, వెంకుంఠ ధామాల నిర్మాణం, పలు అభివద్ధి పనులను ఎమ్మెల్యే బాజారెడ్డి గోవర్ధన్ శనివారం ప్రారంభించారు. బాజిరెడ్డికి కార్పొరేటర్ యమున అనిల్ ఆధ్వర్యంలో టపాకాయల తో పెద్ద ఎత్తున స్వాగతించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

రంజాన్ పండగ నేపథ్యంలో భారీ బందోబస్తు

- ఈద్గా మసీదుల వద్ద పోలీసుల మోహరింపు
- ఎప్పటికప్పుడు పర్యవేక్షించిన ఇంచార్జి పోలీస్ కమిషనర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

రంజాన్ పండగ నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఇన్చార్జి పోలీస్ కమిషనర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తును శనివారం ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సమస్యాత్మక ప్రాంతాలు, గల్లి గల్లీలలో పోలీసులు మకాం వేశారు. మసీదులు ఈద్గా వద్ద పెద్ద ఎత్తున పోలీస్ బలగాలను మోహరించారు. నిజామాబాద్ ఇన్చార్జి పోలీస్ కమిషనర్ ప్రవీణ్ ఆదేశాల మేరకు నిజామాబాద్ సబ్ డివిజన్ పరిధిలో నిజామాబాద్ ఏసిపి కిరణ్ కుమార్ బోధనలో బోధన్ ఏసిపి కిరణ్ కుమార్, ఆర్మూర్లో ఆర్మూర్ ఎసిపి ప్రభాకర్, ఆధ్వర్యంలో బందోబస్తు పటిష్ట పరిచారు. ఎప్పటికప్పుడు ఇన్చార్జి పోలీస్ కమిషనర్ సమాచారాన్ని తెలుసుకుంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి ఆదేశాలు జారీ చేశారు

ఘనంగా మడివేల్ మహారాజ్ వేడుకలు

- పండగను ఘనంగా జరుపుకున్న సిర్నపల్లి రజకులు


బోనాల ఊరేగింపులో మహిళలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని సంస్థాన్ సిర్నాపల్లి గ్రామంలో రజకుల కులదైవ మైన మడివేలు మహారాజ్ పండగను సిర్నాపల్లి రజకులు రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. శనివారం బోనాలతో గుడికి వెళ్లి ప్రార్థనలు చేశారు. అనంతరం గ్రామంలో బోనాల ఊరేగింపు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిఏటా పండగను కోతల సమయంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని కులపెద్దలు తెలిపారు. కార్యక్రమంలో సదర్ పెద్దమనుషులు లింగమల్ల బాలరాజ్, ఇస్త్రీరి సాయిలు, సంఘమొల్ల రవీందర్, గంగాధరోల్ల చిన్న సాయిలు, లింగమల్ల సతీష్, గడ్డమీది సాయవ్వ, గంగాధరోల్ల ఇస్త్రీరి సాయిలు, టేకుమల్లె సతీష్ కు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి భక్తుల విరాళం


విరాళం అందజేసిన వారికి సన్మానం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి తిప్పాపూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు నర్సింహారెడ్డి రూ.5,116 నగదును ఆలయ చైర్మన్ సిద్దరాములుకు అందజేశారు. ఈ సందర్భంగా విరాళం అందజేసిన వారిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దాయారి సాయిరెడ్డి, సర్పంచ్ స్వామి, ఉప సర్పంచ్ నర్సింలు, వీడీసీ అధ్యక్షులు నాగరాజు, వీడీసీ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్, రాజయ్య, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ సురేష్


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-మద్నూర్

వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మండల కేంద్రంలోని మద్నూర్ పాత బస్టాండ్‌లో 1990-91 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని సర్పంచ్ సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పూర్వ విద్యార్థులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ విటల్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు డాక్టర్ విజయ్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మహనీయుల ఉత్సవ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలి

- ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సమితి


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-రెంజల్

బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహిస్తున్న మహనీయుల జయంతి ఉత్సవ సభకు అధిక సంఖ్యలో తరలి రావాలని, ఎస్సీ ఎస్టీ బీసీ హక్కుల పరిరక్షణ సమితి బోధన్ డివిజన్ కన్వీనర్ నీరడీ ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి పరిధి కోటేశ్వర్, నీరడీ రవికుమార్ స్పష్టం చేశారు. శనివారం మండల కేంద్రంలో మహనీయుల ఉత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 14 నుంచి 30 వరకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పెద్దఎత్తున బోధన్ పట్టణంలో ఆమ్నే సాంనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు వారు తెలిపారు. బోధన్ నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గీలందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు సిద్ధ ప్రభాకర్, జక్కుల అబ్బయ్య జే సంతోష్, సిద్ధ సాయిలు, శివకుమార్, మెరుగు పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద ముస్లిం కుటుంబాలకు పాలు పంపిణీ


పాలు పంపిణీ చేస్తున్న సాయిలు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కళ్యాపూర్ గ్రామానికి చెందిన రైతు సమన్వయ కమిటీ మండలాధ్యక్షులు కాశం సాయిలు నిరుపేద ముస్లిం కుటుంబాలకు ఉచితంగా శనివారం పాలు పంపిణీ చేశారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని తానే స్వయంగా సొంత ఖర్చులతో పాలను కొనుగోలు చేసి వాటిని ఉచితంగా వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు కుమార్, లోకేష్ తదితరులున్నారు.

బీజేపీ కామారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలుగా సంధ్య



నవతెలంగాణ-భిక్కనూర్

బీజేపీ కామారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలుగా బక్కి సంధ్య బాలరాజ్ నియమిస్తున్నట్టు కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే అరుణతార నియామకపత్రాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మహిళా మోర్చా అధ్యక్షురాలు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా మహిళా మోర్చా అధ్యక్ష పదవికి న్యాయం చేస్తూ, బీజేపీ పార్టీని కామారెడ్డి జిల్లాలో బలోపేతం చేయడానికి తన సాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు.

దళితరత్న అవార్డు గ్రహీతకు సన్మానం


అవార్డు గ్రహీతను సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రంలో వారంతాపు సంత షెడ్డులో దళిత రత్న అవార్డు గ్రహీత సుధాకర్‌కు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత సుధాకర్ మాట్లాడారు. దళితుల అభ్యున్నతి కోసం పాటు పాడినట్టు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తన సేవలను గుర్తించి దళితరత్న అవార్డును రాష్ట్ర మంత్రి, కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర ఎస్సీ కమిషనర్ యోగిత రాణి, ఉత్సవ కమిటీ ప్రెసిడెంట్ మెడి పాపన్న చేతుల మీదుగా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో అవార్డు అందుకున్నట్టు వివరించారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీల సమస్యలపై ముందుండి పోరాటం చేస్తానని వివరించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు టేకటి సామెల్, జిల్లా వర్కింగ్ కమిటీ చైర్మన్ ఆకరమ్, మందయ్య, జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి, కార్యదర్శి మల్లసాయిలు, రెంజల్, బోధన్, మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-భిక్కనూర్

మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ షబ్బీర్ అలీని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి, భిక్కనూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి శనివారం కామారెడ్డిలోని ఆయన నివాసంలో కలిసి రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దయాకర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, కంచర్ల ఎంపీటీసీ మోహన్ రెడ్డి, లింగారెడ్డి, సిద్ధ గౌడ్, ఆంజనేయులు, సురేష్, నర్సింలు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే హన్మంత్‌షిండే
- పలుచోట్ల ధాన్యం కొనుగోలు
- కేంద్రాలు ప్రారంభం


పిట్లం : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే


లింగంపేట్‌లో..

నవతెలంగాణ-పిట్లం/భిక్కనూర్/లింగంపేట్

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే హన్మంత్‌షిండే అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో, చిల్లర్గి సహకార సంఘం పరిధిలోని బండాపల్లి, గౌరారం, గౌరారం తండాలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులను ఆదుకునేందుకు అన్ని విధాలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు. ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యమునకు 2060 , బి గ్రేడ్ 2040 రూపాయలుగా సూచించిన ధరను లబ్ది పొందాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శపథంరెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు విజయ్, సాయిరెడ్డి, లక్ష్మారెడ్డి, వాసరి రమేష్, నారాయణరెడ్డి, పుట్టి రాములు, సర్పంచులు, ఎంపీటీసీలు స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

భిక్కనూర్ : దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ఎంపీపీ గాల్‌రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని కాచాపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీసీసీబీ డైరెక్టర్, బస్వాపూర్ సొసైటీ చైర్మన్ లింగాల కృష్ణ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటలను కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని, రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు మద్దతు ధర అందజేస్తుందని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సులోచన సుదర్శన్, ఉపసర్పంచ్ సిద్ధగౌడ్, మాజీ ఎంపీపీ సుదర్శన్, ఏఈవో ఆనంద్, సీఈవో మహేశ్వరి, సొసైటీ డైరెక్టర్లు, వార్డు సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కోమటిపల్లిలో..

లింగంపేట్ : మండలంలోని కోమటిపల్లి గ్రామంలో లింగంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్‌విండో చైర్మన్ దేవేందర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు వసతులు కల్పించామన్నారు. గ్రామాల్లో రైతులు దళారీల బారిన పడకుండా రైతులకు ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుగుణ రమేష్, ఎంపీటీసీ కళ్యాణి, దత్తు, సింగిల్ విండో కార్యదర్శి సందీప్, రైతులు ప్రణీత్, నరసింహులు, గంగారం తదితరులు పాల్గొన్నారు.


భిక్కనూర్ మండలంలో..

మహాత్మ బసవేశ్వరుని ఆశయాలను అనుసరించాలి

- ఆర్డీఓ రాజేశ్వర్


బోధన్‌లో నివాళులర్పిస్తున్న పలువురు

నవతెలంగాణ-బోధన్/జుక్కల్

సమసమాజ స్థాపనకు కృషి చేసిన మహాత్మా బసవేశ్వరుడు ఆశయాలు ప్రతి ఒక్కరూ అనుసరించాలని బోధన్ ఆర్డీఓ రాజేశ్వర్ అన్నారు. శనివారం సాలూర మండల కేంద్రంలో వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా బసవేశ్వరుని 890వ జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవస్థలో అసమానతలను రూపుమాపడానికి, కుల రహిత సమాజం కోసం బసవేశ్వరుడు కృషి చేశాడన్నారు. బాల్య వివాహాలను వ్యతిరేకించారని అన్నారు. అన్ని కులమతాలు సమానమేనని సూచిస్తూ బ్రాహ్మణ అమ్మాయి, దళిత వ్యక్తి ఇచ్చి వివాహం చేసి ఆదర్శంగా నిలిచారని, ఈ ఘటనను సమాజం వ్యతిరేకించిన తాను నమ్మిన సిద్ధాంతం కోసం కృషి చేశారని అన్నారు. వెయ్యి సంవత్సరాల క్రితమే సమసమాజం కోసం కృషి చేసిన బసవేశ్వరుడు నేడు అందరికీ దార్శనికుడని పేర్కొన్నారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మమత, సర్పంచ్ చంద్రకళ, ఎంపీపీ బుద్దె సావిత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బుద్దె రాజేశ్వర్, డీసీసీబీ డైరెక్టర్ గంగారెడ్డి, ఏఎంసీ చైర్మెన్ వీఆర్ దేశాయి, ఐడీసీఎంఎస్ డైరెక్టర్ రాజాగౌడ్, సొసైటీ చైర్మెన్ జనార్ధన్, వీరశైవ లింగాయత్ అధ్యక్షులు శివపూజ శంకర్, శివరాజ్, గడ్డం గంగులు, రాజ్ పటేల్, సురేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.


జుక్కల్‌లో..

మండలంలో ఘణంగా బసవ జయంతి వేడుకలు..

జుక్కల్ :మండలంలోని పలు గ్రామాల్లో బసవ జయంతి వేడుకలను వీరశైవ లింగాయత్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అక్షయ తృతీయ రోజు ప్రతి యేటా అధికారికంగా నిర్వహిస్తున్నట్టుతెలిపారు. మహత్మ బసవేశ్వరుని ప్రవచనలు, సర్వమతాలు సమానమని తెలియపర్చి ప్రతి మానవుజు సన్మార్గంలో నడుచుకోవాలని, ధర్మాన్ని రక్షించుకొని అందరితో కలిసి మెలిసి ఉండాలని సూచించారు. గ్రామాలలో బసవేశ్వర విగ్రహలకు, చిత్రపటాలకు పూలమాలలు వేశారు. ర్యాలీ నిర్వహించారు. ఆయా గ్రామాలలో ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, వీర శైవులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సురేందర్ రెడ్డి


శుభాకాంక్షలు తెలుపుతున్న సురేందర్‌రెడ్డి

నవతెలంగాణ-వర్ని

నియోజకవర్గంలోని ముస్లింలకు బి.ఆర్.ఎస్ రాష్ట్ర యువ నాయకులు పోచారం సురేందర్‌రెడ్డి శనివారం రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చందూర్ మండల మైనార్టీ సోదరుల ఆహ్వానాన్ని స్వీకరించి మైనార్టీ సోదరులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు సర్పంచ్ సాయిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అశోక్, మేక బుజ్జిన్న, హైమద్, ముజ్జు, షకీల్, అశ్వక్, అన్సర్ ఖాన్, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు


ముజిబొద్దీన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-భిక్కనూర్

రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ముసిబుద్దీన్‌ను ఎంపీపీ గాల్‌రెడ్డి, భిక్కనూర్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ నాగభూషణం గౌడ్ రంజాన్ పండుగ సందర్భంగా కామారెడ్డిలోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భిక్కనూర్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కామ్రేడ్ లెనిన్ జయంతి


లెనిన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్

మార్కిస్ట్ మహోపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ 153వ జయంతిని బోధన్ పట్టణంలోని గ్రామ చావిడి వద్ద సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా బోధన్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీపీఐ(ఎంఎల్) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ మాట్లాడుతూ.. ప్రజాపంథా మార్గంలోనే భారత దేశంలో విప్లవ ఉద్యమాన్ని నిర్మిద్దామని, దాని సాధనకై దేశంలోనే అనేక విప్లవ శక్తులు పోరాడుతున్నాయని అన్నారు. నేడు దేశంలో రాష్ట్రంలో గల పాలక పార్టీలు కార్మికవర్గానికి, ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా దేశ, విదేశీ కార్పోరేట్ శక్తులకు రాయితీలు కల్పిస్తూ, దేశ ప్రజానీకంపై పన్నుల భారాన్ని మోపుతున్నారని మండిపడ్డారు. దేశ ప్రజానీకానికి అబద్ధపు ప్రచారాలతో భ్రమలకు గురి చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. నేడు దేశంలో ప్రజాసామిక హక్కుల రక్షణకై ఐక్యంగా ఉద్యమించాలని, మోడీ తీసుకు వస్తున్న ఫాసిజానికి వ్యతిరేకంగా విప్లవ కమ్యూనిస్టు పార్టీలు ముందుగా ఐక్యం కావలసి ఉందన్నారు. ఫాసిజానికి వ్యతిరేకంగా సకల శక్తులూ, సకల ప్రయత్నాలు చేయాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి పడాల శంకర్, సుల్తాన్ సాయిలు, పిఓడబ్ల్యు బోధన్ పట్టణ అధ్యక్షురాలు బి.నాగమణి, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు సిహెచ్ గంగారాం, లక్ష్మీబాయి, డి.పోశెట్టి, ఐఎఫ్‌టీయూ నాయకులు సిహెచ్ యాదగిరి గౌడ్, రేఖ, ఈరమణి, పద్మ గంగామణి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

షబ్బీర్ అలీని కలిసిన వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి


షబ్బీర్ అలీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-తాడ్వాయి/భిక్కనూర్

మాజీ మంత్రి షబ్బీర్ అలీని ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. రంజాన్ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పూల బొకేను అందజేశారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట ఎల్లారెడ్డి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మాజీ మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు..

భిక్కనూర్ :మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ షబ్బీర్ అలీని ఉమ్మడి జిల్లా డీసీసీబీ మాజీ అధ్యక్షులు ఎడ్ల రాజిరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్‌రెడ్డి శనివారం కామారెడ్డిలోని ఆయన నివాసంలో కలిసి రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్టెడి సుధాకర్ రెడ్డి, అంకం రాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయానికి రూ.50 వేల విరాళం


విరాళం అందజేసిన వారికి సన్మానం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి తనవంతుగా గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు గుండోజి రవీందర్ శోభ దంపతులు రూ. 50 వేల విరాళం అందజేశారు. శనివారం విరాళం మొత్తాన్ని అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. వారికి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు బద్దం రాజశేఖర్, పెంట కిషన్, తీగల హరీష్ రెడ్డి, సున్నం మోహన్, సుంకరి మురళి, తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ మహిళ మోర్చా అసెంబ్లీ కన్వీనర్‌గా విజయలక్ష్మి


నియామకపత్రం అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి అసెంబ్లీ ఓబీసీ మహిళ మోర్చా కన్వీనర్‌గా విజయలక్ష్మిని నియమిస్తూ జిల్లా ఓబీసీ అధ్యక్షుడు మహారాజుల మురళి నియమకపత్రాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఓబీసీ అధ్యక్షుడు మురళి మాట్లాడుతూ.. మహిళ మోర్చా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం రాష్ట్ర నాయకులు బైండ్ల పోచన్న మాట్లాడుతూ.. ఓబీసీ బలోపేతానికి ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త కృషి చేయాలన్నారు. అదేవిధంగా విజయలక్ష్మి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి బాధ్యతను అప్పగించిన జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో దళిత మోర్చా రాష్ట్ర కో కన్వీనర్ బత్తిని దేవేందర్, ఓబీసీ జిల్లా కార్యవర్గ సభ్యులు మర్రి బాలకిషన్, మండల అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ సతీష్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్, విద్యా సాగర్, సాయిలు, పట్టణ అధ్యక్షులు శివ, నాగం గోపి, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు పోతుగంటి సాయిలు, టౌన్ మహిళా ప్రెసిడెంట్ సుజాత, సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సాయిరెడ్డి, బొండ్ల సాయిలు, ప్రశాంత్, మల్లన్న, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

24న తాళ్ళరాంపూర్ సొసైటీ ఫంక్షన్ హాల్ వేలం

నవతెలంగాణ-ఏర్గట్ల

ఈ నెల 24 సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని డీసీఓ కార్యాలయంలో తాళ్ళ రాంపూర్ పీఏసీఎస్ సొసైటీ ఫంక్షన్ హల్ వేలం ఉంటుందని తాళ్ళ రాంపూర్ పీఏసీఎస్ అధ్యక్షులు పెద్దకాపుల శ్రీనివాస్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వారు తాళ్ళ రాంపూర్ పీఏసీఎస్‌లో సంప్రదించినట్లైతే వారి వివరాలను నిజామాబాద్ డీసీఓ కార్యాలయానికి పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు.

నిజాంసాగర్ కెనాల్ పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని అమ్రాద్ గ్రామ శివారులోని నిజాంసాగర్ ఇరిగేషన్ కెనాల్ కట్టపై ప్లాంటేషన్ ఏర్పాటు చేసేందుకు జిల్లా అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా శనివారం పరిశీలించారు. ముందుగా గత సంవత్సరం నాటిన మొక్కలను పరిశీలించి, ఈ సంవత్సరం హరిత హారంలో మొక్కలను నాటడానికి స్థలాన్ని పరిశీలించారు. ఆమెతో పాటు డిఆర్డిఏ చందర్ నాయక్, ఏపిఓ ఓంకార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



అక్షయ తృతీయ సందర్భంగా మజ్జిగ పంపిణీ

నవతెలంగాణ-నవీపేట్

అక్షయ తృతీయ సందర్భంగా జన విజ్ఞాన వేదిక ఆర్గనైజర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో శనివారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెవీవీ హెల్త్ కన్వీనర్ రాజశేఖర్ మాట్లాడుతూ ఎండ తాపం విపరీతంగా పెరిగిపోవడంతో మహిళలకు, చిన్నారులకు మజ్జిగను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఎండ తాపం నుండి వృద్ధులను పిల్లలను కాపాడుకునేందుకు ఇంటి వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో లక్ష్మణ్, మహిళలు, పిల్లలు ఉన్నారు.



శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాలి

- ఘనంగా సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ 54వ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-ఆర్మూర్

సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలో శ్రామిక్ ఆదర్శ నగర్ నగర్‌లో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి దాసు జెండాని ఎగరవేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన ఆవిర్భావ దినోత్సవ సభలో దాసు మాట్లాడుతూ, పార్టీ ఆవిర్భావ దినోత్సవం, రంజాన్ పర్వదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు దేశంలో నరేంద్ర మోడీ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు. శ్రమకు తగిన ఫలితం రావాలని, ప్రజల మౌలిక సమస్యల పరిష్కరించబడాలని, ఒక మనిషి మరొక మనిషి దోపిడీ చేయని వ్యవస్థ కావాలని న్యూ డెమోక్రసీ పోరాడుతుందని ఆయన తెలిపారు. మార్క్సిస్టు మహోపాధ్యాయులు లెనిన్ జయంతిని పార్టీ పుట్టినరోజుగా నిర్వహించుకుంటున్నామని, ఆయన వివరించారు. పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రామిక వర్గం అడుగడుగునా దోపిడీకి అవమానలకు గురవుతుందని, ఆయన అన్నారు . నరేంద్ర మోడీ సబ్కా వికాస్ నినాదం ఒక మాటల గారడి అని అన్నారు . భారతదేశ ప్రపంచంలోని 191 దేశాల జాబితాలో ఆకలిలో 107వ పర్యావరణంలో 108వ పత్రిక స్వేచ్ఛలో 150 స్థానంలో ఉన్నదని యుఎన్‌డిపి వెల్లడించిందని తెలిపారు. సమస్త సంపద సృష్టించే రైతు, కార్మికుల వద్ద కేవలం మూడు శాతం మాత్రమే సంపద ఉందని ఆక్స్ఫాం నివేదిక వెల్లడించిందని ఆయన తెలిపారు. మోడీ సర్కార్ లౌకిక విలువలని విస్మరించి, ప్రజాస్వామ్యాన్ని పాతర వేసి ఫాసిస్టు విధానాలతో పరుగులు తీస్తున్నారని ఆయన అన్నారు. కనుక కార్మికులు, రైతులు ఐక్యంగా శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి, సమసమాజ స్థాపనకై ముందుకు సాగాలని దాసు పిలుపునిచ్చారు. ఆవిర్భావ దినోత్సవంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఆర్మూర్ పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి సూర్య శివాజీ, జిల్లా పి వై ఎల్ అధ్యక్షులు ఎస్ రవి, పి వై ఎల్ నాయకులు ఎస్.వెంకటేష్, అజీమ్, పి డి ఎస్ యు డివిజన్ అధ్యక్షులు ప్రిన్స్, సమీర్ ఏఐకేఎంఎస్ డివిజన్ కమిటీ అధ్యక్షులు బాబురావు, ఐఎఫ్టియు నాయకులు శివకుమార్, మగ్గంపటేల్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.



సిరికొండ:జెండా ఆవిష్కరించిన నాయకులు



ఆర్మూర్: లెనిన్ జయంతిలో మాట్లాడుతున్న నాయకులు



కమ్మర్‌పల్లి: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

కమ్మర్‌పల్లి: మండలకేంద్రంలో శనివారం సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా కార్యాలయం వద్ద మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ లేని 153 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ప్రజాపంథా కార్యాలయం ముందు మండల కార్యదర్శి కామ్రేడ్ అశోక్ జండా ఎగరవేశారు. సందర్భంగా అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సారా సురేష్ మాట్లాడుతూ...భారతదేశ విప్లవోద్యమానికి దేశ పరిస్థితులను అన్వయించుకొని కార్మిక కర్షక విద్యార్థి రైతు కూలీ రైల్వే ఆర్టీసీ పోరాటాలు ప్రజాపంథా మార్గంలో కార్మిక, కర్షక నూతన ప్రజాతంత్ర విప్లవం సాధించేందుకు కామ్రేడ్ లెనిన్ చేసిన సైదాంతిక, నిర్మాణ కృషిని అధ్యయనం చేయాలని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఉట్నూర్ బాలయ్య, ఉట్నూర్ ఆనంద్, ఉట్నూర్ గంగాధర్, ఉట్నూర్ అశోక్, మహిళా సంఘం లక్ష్మక్క, నరేందర్, జిల్లా ఉపాధ్యక్షురాలు సత్తెక్క, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్: సీపీఐఎంఎల్ ప్రజాపంథా సబ్ డివిజన్ కమిటీ అధ్వర్యంలో మహాపాధ్యాయుడు లెనిన్ 153 వ జయంతి పట్టణంలోని కుమార్ నారాయణా భవన్ లో నిర్వహించారు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజా పంథా డివిజన్ కార్యదర్శి బి దేవరం, సబ్ డివిజన్ కార్యదర్శి కిషన్ మాట్లాడరు... . కార్యక్రమంలో సబ్ డివిజన్ నాయకులు ఠాకూర్, గంగన్న రాజన్న నరేందర్ దుర్గా ప్రసాద్ పద్మ , లక్ష్మి, ప్రజా సంఘాల నాయకులు నజీర్, నిఖిల్, సంతోష్, వంశీ, సిద్దు, రోజా, రాజు తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా సిరికొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రజాపంథా జండా ఆవిష్కరణ శనివారం మండల కార్యదర్శి కామ్రేడ్ ఆర్ రమేష్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాపంథా పార్టీ జిల్లా నాయకులు పి. రామకృష్ణ మాట్లాడుతూ... కామ్రేడ్ లెనిన్ 153వ పుట్టినరోజు ఏప్రిల్ 22, రష్యన్ బొల్సివిక్ పార్టీ నిర్మాతగా, రష్యా విప్లవ సారధిగా, సామ్రాజ్యవాద యుగానికి వర్తింపజేసిన మార్క్సిస్టు మహోపాధ్యాయుడిగా, కార్మికవర్గ ఉద్యమానికి కమ్యూనిస్టు, విప్లవోద్యమానికి సైద్ధాంతిక భూమిక జోడించిన మహా నాయకుడిగా, సిద్ధాంతకర్తగా, విప్లవ నేతగా, కామ్రేడ్ లెనిన్ ప్రపంచ దేశాలకు దిక్సూచి అని అయన అన్నారు. భారతదేశ విప్లవోద్యమానికి దేశ పరిస్థితులను అన్వయించుకొని, ప్రజాపంథా మార్గంలో కార్మిక, కర్షక నూతన ప్రజాతంత్ర విప్లవం సాధించేందుకు కామ్రేడ్ లెనిన్ చేసిన సైదాంతిక, నిర్మాణ కృషిని అధ్యయనం చేయాలని అన్నారు. ప్రజలందరినీ సమీకరించి ఉద్యమించినప్పుడే కామ్రేడ్ లెనిన్ కు వారసులమవుతామని ఆయన అన్నారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు బి బాబన్న, ఎం సాయ రెడ్డి, కిషోర్, కట్ట రాములు, నగేష్, గ్యామ గంగారం, నరేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆదివారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 14వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సంతోష్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో జనవరి 01 2020 నుండి మార్చి 31, 2023 వరకు జరిగిన పనులపై ఎస్ఆర్‌పి ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ బృందం ఈనెల 16 నుండి 22వ వరకు సామాజిక తనిఖీ నిర్వహించినట్లు పేర్కొన్నారు. గ్రామాలలో సామాజిక పూర్తయినందున ఈనెల 23న మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 8 గంటలకు ప్రజా వేదిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రజా వేదికలో సామాజిక బృందం సభ్యులు గ్రామాల వారీగా తనిఖీ నివేదిక చదివి సమర్పిస్తారని తెలిపారు. మండలంలో ఉపాధి హామీ సిబ్బంది, పోస్టల్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు ప్రజా వేదికకు తప్పనిసరి హాజరుకావాలని సూచించారు.

బాలుడు అదృశ్యం

నవతెలంగాణ-కంఠేశ్వర్



నిజామాబాద్ నగరంలోని మూడవ పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యార్థి అదృశ్యమనట్లు అదృశ్య కేసు నమోదు చేసినట్లు మూడవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రావణ్ కుమార్ శనివారం తెలిపారు. ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ నగరంలోని మూడో పోలీస్ స్టేషన్ పరిధిలోగల నాందేవాడ, నిజామాబాద్ కు చెందిన పటివార్ నాగేష్, (15) ఈనెల 20న ఇంటినుండి వెళ్లి తిరిగి రాలేదు. తన తల్లి పటేవార్ శిరీష, తండ్రి రాజు కొడుకు గురించి అంతటా వెతికినా ఆచూకీ దొరకలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మూడో పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. విద్యార్థి వివరాలు తెలిస్తే టౌన్-3 పోలీస్ స్టేషన్, నిజామాబాద్ ఎస్సై ఫోన్ నం.8712659839 లేదా 08462220350కు తెలపాలని ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

25న ప్రతీ గ్రామంలో బీఆర్ఎస్ జెండా ఎగరాలి

- పార్టీ ప్లీనరీకి తరలి రావాలి
- ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పిలుపు

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

ఈనెల 25న పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించే ప్లీనరీ సమావేశం సందర్భంగా ప్రతీ గ్రామంలో బీఆరెస్ పార్టీ జెండా ఎగుర వేయాలని పార్టీ నాయకులకు, ప్రజాప్రతినిధులకు ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ప్లీనరీ సమావేశం నిజామాబాద్‌లోని భూమారెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నందున ఉదయం 10 గంటలలోపు సమావేశ స్థలానికి చేరుకోవాలని అన్నారు. ఎంపీపీలు, జడ్పీటీసీలు, మండల పార్టీ ప్రెసిడెంట్లు, ప్రధాన కార్యదర్శులు, సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కమిటీ ప్రెసిడెంట్లు, ప్రధాన కార్యదర్శులు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీ సభ్యులు, సొసైటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, సీనియర్ బీఆరెస్ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సోషల్ మీడియా మిత్రులు అంతా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

గుండారంలో రంజాన్ విందు



రంజాన్ విందులో పాల్గొన్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

నిజామాబాద్‌రూరల్ మండలం గుండారం గ్రామపంచాయతీ పరిధిలో మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు జమీర్ ఖాన్ ఇంట్లో రంజాన్ పండుగ విందు కార్యక్రమంలో జిల్లా యువనాయకులు ధర్పల్లి జడ్పిటిసి, ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాజిరెడ్డి జగన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి బోల్లేంక సుమలత గోపాల్ రెడ్డి, ఎంపీపీ బానోత్ అనూష ప్రేమ్ నాయక్, పార్టీ మండల అధ్యక్షులు మీసాల మధుకర్ రావు, పీఏసీఎస్ చైర్మన్ శ్రీధర్, గుండారం ఎంపిటిసి గంగాధర్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ గోపాల్ నాయక్, మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి వసంతరావు, గ్రామ శాఖ అధ్యక్షులు ఉమాపతి, గామ టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు పోతన తదితరులు పాల్గొన్నారు

రక్ష స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ- ఆర్మూర్

రక్ష స్వచ్ఛంధ సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో పట్టణములోని ఖాందేష్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి ఆశన్నగారి రాజేశ్వర్ రెడ్డి శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ బాటసారుల దాహార్తిని తీర్చడంకోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారిని అభినందించారు. రక్ష సభ్యులు రాజేశ్వర్ రెడ్డిని శాలువా పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఖాందేష్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి విద్యా ప్రవీణ్ పవార్, మున్సిపల్ కౌన్సిలర్లు సంగీత ఖాందేష్ , సుంకరి రంగన్న , అల్జాపూర్ మహేందర్ , సంస్థ ఉపాధ్యక్షులు జిందమ్ నరహరి , విద్యా గోపి కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బేతు గంగాధర్, ఖాందేష్ సత్యం, తులసి పట్వారి, మీరా శ్రావణ్, నరేశ్, బారాస నాయకులు నర్మె నవీన్, హమీద్, ఖాందేష్ గంగా మోహన్, సుదర్శన్, నరేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం కమిటీకి సన్మానం



నవతెలంగాణ-నందిపేట్

నందిపేట్ మండలం ఐలాపూర్ గ్రామంలో గతసంవత్సరం ముస్లింకమిటీ అధ్యక్షులను నూతన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు షాదుల్లా నసీరుద్దీన్ సన్మానించారు. మైనార్టీల అభివద్ధికోసం నిరంతరం కషిచేసిన మౌలానా పూలమాలలువేసి శాలువాతో సన్మానించారు. అంతకు ముందు రంజాన్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐలపూర్ గ్రామకమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఆరోపణలు

నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్

నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆరోపణలు చేయడం విడ్డూరమని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. వేల్పూర్ మండల కేంద్రంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మానాల మోహన్ రెడ్డికి చెక్ డ్యామ్‌ల గురించి, రైతుల గురించి కనీస అవగాహనా ఉంటే ఆలా మాట్లాడరని అన్నారు. ఒకప్పుడు బాల్కొండ నియోజకవర్గం కరువు తో వర్షం పడక పంటలు పండక పుస్తెలు అమ్మి బోర్లు వేసేవారన్నారు. అలాంటి ప్రాంతం ఈరోజు పచ్చని పంటలతో కళకళ లాడుతుందని, ఆ ఘనత ప్రశాంత్‌రెడ్డికే దక్కుతుంది అన్నారు. పెద్ద వాగు వాటర్ వృధా కాకుండా చెక్ డ్యామ్‌లు నిర్మించారన్నారు. ఎండాకాలంలో కూడ చెరువులు అలుగు లు పరుతున్నాయంటే అది ప్రశాంత్ రెడ్డి కృషి అని అన్నారు. రోడ్లు ప్రతి ఊరికి సిమెంట్ రోడ్లు వేయించారన్నారు. కాంగ్రెస్ పాలనలో గ్రామానికి 5లక్షలు ఇస్తే అదే గొప్ప ఇప్పుడు ప్రతి గ్రామానికి కొన్ని కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. మోహన్ రెడ్డి అభివృద్ధిలో చర్చకు సిద్ధమా అంటున్నావ్... నీ రేంజ్‌కు మేమే ఎక్కువ ఎప్పుడు ఎక్కడ అంటావో చెప్పు.. నీతో చర్చకు రెడీ సమావేశంలో ఎంపీపీ బీమా జామున రాజేందర్, వైస్ ఎంపీపీ భోజపల్లి సురేష్, మండల్ పార్టీ అధ్యక్షులు నాగాధర్ రెడ్డి జిల్లా మార్కెటింగ్ డైరెక్టర్ మిట్టపల్లి మహిపాల్, సీనియర్ నాయకులు సామ మహిపాల్, ఆర్టిఏ మెంబర్ రేగుల రాములు, మోహన్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కామ్రేడ్ ఐలాపురం గంగారాం ఆశయాలను సాధించుకుందాం

నవతెలంగాణ-నవీపేట్

కామ్రేడ్ ఐలాపురం గంగారం ఆశయాలను సాధించుకుందామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాయక్ వాడి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో మాజీ సిఐటియు మాజీ మండల అధ్యక్షులు కామ్రేడ్ ఐలాపురం గంగారం రెండవ వర్ధంతి సభను గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. గంగారాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాయక్‌వాడి శ్రీనివాస్ మాట్లాడుతూ.. గంగారం కార్మిక వర్గ సమస్యలతో పాటు, సామాజిక, ఇండ్ల స్థలాల పోరాటంలో క్రియాశీలకంగా పాల్గొన్నారని గుర్తుచేశారు. కార్మిక వర్గ సమస్యల పరిష్కరించే రాజ్యం రావాలని కోరుకునేవారని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేసినప్పుడే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షులు మేకల ఆంజనేయులు, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు ఇటుక గంగాధర్, డ్రైవర్ పోశెట్టి, రాధా మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

ఎస్ఐని కలిసిన వికలాంగుల విజ్ఞాన సేవా సమితి సభ్యులు

నవతెలంగాణ-ముప్కాల్

దివ్యాంగుల విజ్ఞాన సేవా సమితి జిల్లా అధ్యక్షులు గోపు శ్రీకాంత్ ఆధ్వర్యంలో శనివారం నూతన ఎస్ఐ భాస్కరా చారిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీసు విధానం అమలు చేయడం ద్వారా చాలా మంది భయస్థులు పోలీసులకు దగ్గరై చట్టం పట్ల అవగాహన పొందుతున్నారని దివ్యాంగుల విజ్ఞాన సేవా సమితి జిల్లా అధ్యక్షులు గోపు శ్రీకాంత్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోపు శ్రీకాంత్, శ్రీరామ్ సాగర్, కుమ్మరి సుఖిదాస్, శంకర్ దాస్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ ఏంఆర్పీఎస్ జిల్లా నాయకులు ఎస్ఐ భాస్కరాచారిని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికినట్టు దళిత అవార్డ్ గ్రహీత మోతే భూమన్న తెలిపారు. కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ఓగుల నర్సయ్య టీఎస్ ఏంఆర్పీఎస్ బాల్కొండ అధ్యక్షులు ఉంగరాల నర్సయ్య, ఆర్మూర్ దేవన్న, పోశెట్టి, చిన్న గంగారాం, లాలయ్య తదితరులు కలిసిన వారిలో ఉన్నారు..



ఎస్ఐని కలిసిన విజ్ఞాన సేవా సమితి సభ్యులు

ఆర్థిక సహాయం అందజేసిన ధన్‌పాల్

నవతెలంగాణ-కంఠేశ్వర్

యువకుడి కోసం అర్ధరాత్రి ఆస్పత్రికి వెళ్లి ఆర్థిక సహాయం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ శుక్రవారం రాత్రి అందించారు. నిజామాబాద్ నగరానికి చెందిన బజరంగి దూద్ ఘర్ హెూటల్ యజమాని లక్ష్మణ్ పాండే కుమారుడు అజయ్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. విషయాన్ని వారి స్నేహితులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ నివాసానికి వెళ్లి కలవడంతో వెంటనే వారితో కలిసి ఆస్పత్రికి వెళ్లారు. డాక్టర్‌తో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని మెరుగైన వైద్య సహాయం అందించాలని డాక్టర్లను కోరారు. తక్షణ సాయంగా ధన్ పాల్ లక్ష్మీబాయి విట్టల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 25వేల రూపాయలు అందజేశారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న ధన్‌పాల్‌సూర్యనారాయణ

రూరల్ ఎమ్మేలేకు బీఆర్ఎస్ నాయకుల సన్మానం



ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

జక్రన్‌పల్లి మండలంలోని కలిగోట్, చింతలూర్, పడకల్, భీంగల్ చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజల చిరకాల వాంఛ దశాబ్దాల కళ జాతీయ రహదారి 44 నుండి కలిగోట్ మీదుగా ఛేంగల్ వరకు 16 కిమీ. రెండులైన్ల రోడ్డు (రూ.23 కోట్ల 50 లక్షలు) మంజూరు చేయించిన సందర్భంగా ఎమ్మెల్యే బాజిరెడ్డిని సన్మానించారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామస్తులు మాట్లాడుతూ.. కలిగోట్ మనోహరాబాద్ మధ్యగల డ్రాప్ బ్రిడ్జికి రూ.4కోట్లుతో వర్క్ పనులు నడుస్తున్నాయన్నారు. పడకల్ చెరువు నుండి చెంగల్ వరకు రోడ్ వర్క్ కల్వర్టులకు18 కోట్లతో టెండర్ పిలిచామన్నారు. గతంలో భారీ వర్షాల కారణంగా పడకల్, కేశ్‌పల్లి గ్రామాలకు సంబంధించిన చెరువు ఆయకట్టు తెగిపోయిన విషయం తెలిసిందే. ఆయకట్టు పనులు వేగవంతంగా పూర్తిచేయాలని గ్రామస్తులు కోరగా... అనంతరం ఎమ్మెల్యే ఎస్సీ బద్రి నారాయణకి ఫోన్లో గ్రామఅభివృద్ధి కమిటీ వారి ఆధ్వర్యంలో ఎస్సీతో ఫోన్లో మాట్లాడుతూ...రాబోయే వర్షాకాలం సందర్భంగా రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, తొందరగా చెరువు ఆయకట్టు పనులను తొందరగా పూర్తిచేయాలని అధికారులకు ఫోన్లో ఆదేశించారు. అనంతరం జక్రాన్‌పల్లి మండలవాసులు ఎస్ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను మండల వాసులు క్యాంప్ కార్యాలయంలో కతృజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు కాటిపల్లి చేతన్ విజయ రెడ్డి, పుప్పాల శ్రీనివాస్, జయ గిరిధర్ గౌడ్, పుప్పాలసుకన్య ప్రసాద్, నాయిక రాజు, ఇరు గ్రామాల అభివద్ధి కమిటీ, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.